క్లుప్తంగా

తహసీల్దార్‌గా కరుణాకర్ రెడ్డి బాధ్యతలు



చింతకాని: బోనకల్ డీటీగా పనిచేస్తూ ప్రస్తుతం డిప్యూటేషన్‌పై ఖమ్మం కలెక్టరేట్‌లో పనిచేస్తున్న టి.కరుణాకర్‌రెడ్డిని చింతకాని తహసీల్దార్‌గా బాధ్యతలను అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులను జారీచేయగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. చింతకానిలో ప్రస్తుతం డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న వీరభద్ర నాయక్‌ను ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ) కార్యాలయానికి బదిలీ చేశారు. ఈ మేరకు కరుణాకర్ రెడ్డికి కార్యాలయ సిబ్బంది, నాయకులు అభినందనలు తెలిపారు. బదిలీపై వెళ్లిన వీరభద్ర నాయక్‌ను సన్మానించారు.

న్యాయమూర్తికి వినతి



న్యాయమూర్తితో న్యాయవాదులు

మధిర: మధిర కోర్టులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మధిర బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి టి.రాజగోపాల్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన్ని కలిసి పూలమొక్క అందజేసి సమస్యలు వివరించారు. మధిర కోర్టులో ఖాళీగా ఉన్న కోర్టు సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, నూతన కోర్టు భవన సముదాయాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజడ్ల పుల్లారావు, న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, సుంకు మోహన్ దాస్, దేవరపల్లి సుబ్రహ్మణ్యం, చింతల గోపాల్, పూర్ణచందర్ రావు ఉన్నారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

బోనకల్: ఇసుక అక్రమ రవాణా, గంజాయి, పేకముక్కలు, కోడిపందేలు, మాదకద్రవ్యాల వినియోగం లాంటి నేరాలకు పాల్పడినా, ప్రోత్సయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పొదిలి వెంకన్న అన్నారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మధ్యవర్తుల పేరుతో అసత్య ప్రచారాలు చేస్తే పోలీస్ పేరుతో బెదిరింపులకు పాల్పడినా బాధితులు తమకు ఫిర్యాదు చేయాలన్నారు.

ఫొటోగ్రాఫర్లకు పథకాలు అందించాలి



మాట్లాడుతున్న హుస్సేన్

బోనకల్: ఫొటోగ్రాఫర్లకు సంక్షేమ పథకాలు అందించాలని ఫొటోగ్రాఫర్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కె.హుస్సేన్ కోరారు. మండల కేంద్రంలో ఫొటోగ్రఫీ వ్యవస్థ స్థాపించి 29 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. జిల్లా అధ్యక్షులు మార్గాని వెంకటన్న, మండల అధ్యక్షుడు చిట్టోజి శ్రీనివాసరావు, తిరుపతిరావు, బాబాసాహెబ్, రఘు, శ్రీను, నరసింహారావు, గోపి, నాగరాజు, మహేష్ ఉన్నారు.

నివాళి..

కారేపల్లి: అంగన్‌వాడీల సమస్యలపై పోరాడిన నాయకురాలు ఎస్‌కె.మహబూబి అని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని గాదెపాడు గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్, సీఐటీయూ నాయకురాలు ఎస్‌కె.మహబూబి ఇటీవల మృతిచెందగా మంగళవారం నిర్వహించిన సంస్మరణ సభలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఐటీయూ అనుబంధ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.నాగమణి, పాపారాణి, నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, నరేంద్ర, దుగ్గి కృష్ణ, వజ్జా రామారావు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

బోనకల్: మండలంలోని బ్రాహ్మణపల్లిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు మంగళవారం మాజీ సర్పంచ్ జెర్రిపోతుల రవీంద్ర సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వంగల కృష్ణ, మడుపల్లి వెంకటేశ్వర్లు, చిన్నబ్బాయి, రాములు పాల్గొన్నారు.

ఆలయాల్లో అన్నదానం

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని వేంసూరురోడ్ మెట్టాంజనేయస్వామి, అయ్యగారిపేట శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయాల్లో మంగళవారం స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరికి చెందిన బండి గుర్వారెడ్డి, పద్మప్రియ దంపతులు మెట్టాంజనేయ స్వామి ఆలయానికి రూ.14,500 వితరణ చేసి భక్తులకు అన్నదానం చేశారు. అంకమరాజు, కాలినేని కాంతారావు, జి.వెంకటేశ్వరరావు, వెంకటరమణ, చెన్నయ్య, నాగళ్ల ప్రసాద్, కొప్పుల రజిని పాల్గొన్నారు.

ప్రత్యేక సమస్యలతో..





కొణిజర్ల మండల పరిషత్ కార్యాలయం

గ్రామాలవైపు చూడని ప్రత్యేకాధికారులు

- అస్తవ్యస్తంగా జీపీల పాలన
- నిధుల లేమితో కుంటుపడిన అభివృద్ధి
- కదలని ట్రాక్టర్లు, అప్పుల్లో జీపీఎస్‌లు

కొణిజర్ల: పంచాయతీల్లో ప్రత్యేక పాలన పడకేసింది. స్థానిక సంస్థలకు పాలకుల గడువు ముగిసి ఏడాదిన్నర కావస్తున్నా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం కేంద్ర ప్రభుత్వ వాటా నిధులు నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం సైతం అరకొరగానే నిధులు విడుదల చేస్తుండటంతో గ్రామాల్లో పాలన పూర్తిగా స్తంభించిపోయింది. ప్రత్యేకాధికారులను నియమించినా వారు కనీసం జీపీల వైపు కూడా తిరిగి చూడటం లేదని ఆరోపణలున్నాయి.

వేధిస్తున్న నిధుల కొరత..

ప్రత్యేక పాలనలో పంచాయతీల్లో నిధుల లేమి కొట్టుమిట్టాడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎఫ్‌సీ నిధులు పంచాయతీ కార్మికుల వేతనాలకు కూడా సరిపోవడం లేదు. కేంద్ర ప్రభుత్వ వాటా నిధులు నిలిచిపోవడంతో ఎక్కడి బిల్లులు అక్కడే ఆగిపోయాయి. గ్రామాల్లో ట్రాక్టర్ నడిపేందుకు కూడా డీజిల్‌కు డబ్బులు లేక చెత్త సేకరణ కూడా చేయడం లేదు. పంచాయతీ కార్యదర్శులు తమ చేతి నుంచి డబ్బులు పెట్టి పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నారు. మండలంలోని దాదాపు అన్ని పంచాయతీల సర్పంచ్‌లకు తమ పదవీ కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిలిపివేసింది. రూ.కోట్లలో పెట్టుబడులు పెట్టి నష్టపోయామని మాజీ సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వేతనాలకూ ఇక్కట్లే..

మండలంలోని పలు పంచాయతీల్లో జనరల్ ఫండ్ లేక ఇంటి పన్నులు వసూలు కాక పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వడానికి ఇబ్బందికర పరిస్థితులున్నాయి. పంచాయతీ కార్యదర్శులు ధైర్యం చేసి ఏదైనా పని చేపట్టినా దానికి సంబంధించిన బిల్లులు ఎస్‌టీఓలో పాస్ కావడం లేదు. ప్రస్తుతం వర్షాకాలం పంచాయతీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించడానికి దోమల వ్యాప్తి జరగకుండా ఫాగింగ్ చల్లించాలి. ఇప్పటికే పంచాయతీ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో వారు పనులకు వెళ్లలేకపోతున్నారు. గ్రామాల్లో పాలకవర్గం లేక, ప్రత్యేకాధికారులు ఉన్నా లేనట్లే అన్నచందాన ఉండటంతో గ్రామాల్లో సమస్యలు తిష్ట వేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని ముఖ్యంగా అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యం మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

చుట్టపుచూపుగా.. వస్తూ..

గతేడాది ఫిబ్రవరిలోనే సర్పంచ్‌ల పదవీకాలం ముగియగా, ఆగస్టులో ఎంపీటీసీ సభ్యుల పదవీ కాలం ముగిసింది. అప్పటి నుంచి రెండు మూడు పంచాయతీలకో ప్రత్యేకాధికారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యేకాధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యలను గుర్తించి మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేయాలి. కానీ వారు చుట్టపు చూపుగానే పంచాయతీలకు వస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఒకరిద్దరు పంచాయతీ కార్యాలయాలకు వచ్చినా పంచాయతీ కార్యదర్శులు చెబుతున్న బిల్లులపై సంతకాలు మాత్రం చేసి పోతున్నారని వినికిడి.

అధికారులు పర్యవేక్షిస్తున్నారు..



పంచాయతీలకు ప్రత్యేకాధికారులు పోతున్నారు. ఒక్కో అధికారికి మూడు పంచాయతీలవరకు ఉండటంతో ప్రతీ రోజూ ఒకే పంచాయతీకి పోవడం సాధ్యపడటం లేదు. పనులు పర్యవేక్షిస్తున్నారు. వానాకాలం వ్యాధులు సంక్రమించకుండా జాగ్రత్తలు తీసుకోమని అధికారులను ఆదేశించాం. కార్యదర్శులే శ్రమ తీసుకుని పంచాయతీ ట్రాక్టర్లు నడిపిస్తున్నారు.

– ఏ.రోజారాణి, ఎంపీడీఓ, కొణిజర్ల

క్షేత్ర స్థాయిలో సమస్యలపై అధ్యయనం



మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

సత్తుపల్లిరూరల్: క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలపై అధ్యాయనం చేసి పార్టీని బలోపేతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. పార్టీ మండల, పట్టణ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు సత్తుపల్లి రావి వీరవెంకయ్య భవనంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా మితవాద శక్తులు బలపడుతున్నాయని, చిన్న దేశాలపై అమెరికా ఆధిపత్యం అడ్డుగోలుగా పెరిగిందన్నారు. ట్రంప్ అనాలోచిత చర్యలను చైనా ఎదుర్కొంటుందన్నా రు. బీజేపీ ఆర్‌ఎస్‌ఎస్ ముసుగులో మూఢ విశ్వాసాలను వ్యాప్తి చెందిస్తూ ప్రజల మధ్య అగాధం సృష్టిస్తున్నారన్నారు. డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, జాజిరి శ్రీనివాసరావు, పట్టణ, మండల కార్యదర్శులు కొలికపోగు సర్వేశ్వరరావు, జ్యోతి, బుచ్చయ్య, వెంకటరావు, ఝాన్సీ, కుమారి, కృష్ణ ఉన్నారు..

ముదిగొండ: మతోన్మాదం దేశానికే పెను ప్రమాదమని సీపీఎం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవి అన్నారు. ముదిగొండలోని మచ్చా వీరయ్య భవనంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్‌రావు, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, నాయకులు ఉన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

వైరా: జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో తాము సైతం పాల్గొంటామని ఆశా కార్యకర్తలు సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీహర్షకి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు పట్టణ అధ్యక్షుడు అనుమోలు రామారావు, ఆశాలు రేణుక, హైమావతి, మమత, సుజాత, హిమాంబీ, రేణుక, మహేశ్వరి, కుమారి, కృష్ణవేణి పాల్గొన్నారు.

తల్లాడ: వేతనాలు పెంచాలని మండల వైద్యాధికారి రత్న మనోహర్‌కు ఆశ వర్కర్లు వినతిపత్రం అందజేశారు. ఈ నెల 9న నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఆశవర్కర్ల తల్లాడ మండల కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా తాళ్ల రాణి, వేణి, సభ్యులుగా అన్నమ్మ, రామలక్ష్మీ, దేవకరుణ, ధనలక్ష్మీ, శాంతమ్మలను ఎన్నుకున్నారు. ఆశ వర్కర్లు కృష్ణకుమారి, అంజలి, సరిత, కృష్ణవేణి, లూర్దుమేరీ, చైతన్య, శాంతమ్మ, శ్యామల ఉన్నారు.

కారేపల్లి: మండల గ్రామ పంచాయతీ వర్కర్లు ఎంపీపీ రవీంద్రప్రసాద్‌కు సమ్మె నోటీసును అందజేశారు. ఎస్.నాగేశ్వరరావు, హుస్సేన్, భాస్కర్, అశోక్‌కుమార్, శ్రీను, వెంకటేష్, తిరపయ్య ఉన్నారు.

'ఆరు గ్యారంటీల అమలులో విఫలం'



నివాళులర్పిస్తున్న నాయకులు

ముదిగొండ: ఆరుగ్యారంటీలు అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. మండలంలోని వెంకటాపురంలో మంగళవారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ పాలనలో విద్యకు పెద్ద పీట వేశారన్నారు. అనంతరం మండలంలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మారెడ్డి, వెంకట్‌గౌడ్, హరిప్రసాద్, పోట్ల ప్రసాద్, పచ్చా సీతారామయ్య, వెంకట్రావు, ధర్మారావు, వీరస్వామి పాల్గొన్నారు.

ఆకుకూరలతో అలంకరణ



అలంకరణలో అమ్మవారు

తల్లాడ: ఆషాఢ మాసం శాకాంబరీ ఉత్సవాల సందర్భంగా మంగళవారం తల్లాడలోని కోటమైసమ్మ తల్లి అమ్మవారిని ఆకుకూరలతో అలంకరించారు. అర్చకులు కంచెల సతీష్ శర్మ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయండి

సత్తుపల్లిరూరల్: విద్యుత్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ విద్యుత్ ఉద్యోగులు, అధికారులు మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఉద్యోగులు ప్రసాద్‌బాబు, శరత్‌బాబు ఉన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగుల ఇళ్లకు వెళ్లి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ మట్టా దయానంద్, దోమ ఆనంద్, గాదె చెన్నారావు, ఎండి.కమల్‌పాషా ఉన్నారు.

చెరువును తలపిస్తున్న రహదారి



రహదారిపై నిలిచిన వర్షపు నీరు

వేంసూరు: మండల పరిధిలోని దుద్దెపూడి ప్రధాన రహదారి చెరువును తలపిస్తోంది. గ్రామంలో ప్రధాన రహదారి వెంట డ్రెయినేజీ లేకపోవడంతో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి రోడ్డుపై వర్షం నీరు నిలిచి వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. వర్షం పడిన ప్రతీసారి ఇబ్బందులు తప్పడం లేదని అధికారులు స్పందించి రహదారి నీరు నిల్వ కుండ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పూలే చిత్రపటాలు బహూకరణ



చిత్రపటాలను అందజేస్తున్న నాయకులు

సత్తుపల్లి: ప్రభుత్వ కార్యాలయాల్లోని ఉద్యోగులకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాసరావు మహాత్మ జ్యోతిరావుపూలే చిత్రపటాలను మంగళవారం కార్యాలయాలకు వెళ్లి బహూకరించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, దుస్సా వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సందీప్‌గౌడ్, వెంకటేశ్వరరావు, శ్రీను, రసూల్, డీఎన్ చారి, వెంకటాచారి, ప్రశాంత్ ఉన్నారు.

ద్విచక్ర వాహనం చోరీ

వైరారూరల్: మండలంలోని దాచాపురంలో సోమవారం రాత్రి ద్విచక్ర వాహనం చోరీ జరిగింది. గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ అయిలూరి రామకృష్ణారెడ్డి ఏపీలోని నెమలి గ్రామానికి వెళ్లొచ్చాక రాత్రి తన ఇంటి ఎదుట వాహనాన్ని నిలిపాడు. మంగళవారం ఉదయం చూసే బైక్ లేకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించి ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు.

ముగ్గురిపై బైండోవర్ కేసు

బోనకల్: మండలంలోని గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన ముగ్గురిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు. గ్రామానికి చెందిన మేళ్లచెర్వు కోటేశ్వరావు, ఏసుపోగు కాంతికుమార్, ఏసుపోగు రాజ్‌కుమార్ మధ్య గొడవల నేపథ్యాన శాంతిభద్రతల పరిరక్షణకు బైండోవర్ చేసినట్లు వెల్లడించారు.

నాయీబ్రాహ్మణ సంఘం కమిటీ ఎన్నిక

కొణిజర్ల: నాయీబ్రాహ్మణ సంఘం మండల కమిటీని మంగళవారం మండలకేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కొలిపాక పుల్లారావు, ఉపాధ్యక్షుడిగా బెజవాడ యాలాద్రి, కార్యదర్శిగా కుదురుపాక రమేష్, పట్టణ అధ్యక్షుడిగా కొలిపాక వీరబాబులను ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు నంద్యాల నరసింహారావు కమిటీని ప్రకటించారు. జగదీష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు ఉన్నారు.

సాగునీటి విడుదల షెడ్యూల్ ప్రకటించాలి

వైరా: వైరా రిజర్వాయర్ ఆయకట్టు కింద సాగునీరు పంపిణీకి అధికారులు షెడ్యూల్ తక్షణమే ప్రకటించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కోరారు. ఈ మేరకు మంగళవారం వైరాలో ఇరిగేషన్ అధికారులకు సంఘం నాయకులు వినతి పత్రం ఇచ్చారు. స్పందించిన ఇరిగేషన్ డీఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జూలై రెండో వారం నుంచి సాగునీరు విడుదలకు చర్యలు తీసుకుంటామన్నారు. మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ చింతలచెర్వు కోటేశ్వరరావు, శరాబంది, చలపతిరావు, శ్రీనివాసరావు, కృష్ణారావు, అరుణ, సురేష్ ఉన్నారు.

విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న ఏడీఏ విజయ్‌చంద్ర

చింతకాని: రైతులు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకోవాలని మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ్ చంద్ర అన్నారు. మండల పరిధిలోని నాగులవంచ రైతువేదికలో మంగళవారం నిర్వహించిన రైతునేస్తం ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంటల సాగులో విత్తనాల ఎంపిక ముఖ్యమైందని, నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులను సాధించవచ్చన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంభిస్తూ అధిక లాభాలను పొందాలన్నారు. వరి విత్తనాలను ఎలా శుద్ధి చేసుకోవాలో వివరించారు. నానోయూరియా ప్రయోజనాలు, ఆయిల్ పాం సాగుతో కలిగే లాభాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మానస, విస్తరణాధికారులు కార్తీక్, కల్యాణి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర ఆరోగ్య పథకాలు అందించాలి



మాట్లాడుతున్న రామారావు

మధిర: ప్రజలకు సమగ్ర ఆరోగ్య పథకాలు అందించాలని అసంక్రామిక వ్యాధుల నివారణ ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ రామారావు అన్నారు. ఈ మేరకు దెందుకూరు ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులు, వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రికార్డులను తనిఖీ చేశారు. వైద్యులు పృథ్వీరాజ్ నాయక్, శృతి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: అసంక్రమణ వ్యాధులపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామారావు, వైద్యాధికారి జె.ప్రశాంత్ సూచించారు. ఈ మేరకు మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో వారు మాట్లాడారు. డాక్టర్లు రంజిత్, కార్తీక్, అశ్విని, సిబ్బంది శేషు పద్మ, పద్మావతి, వేణుగోపాల్, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

ఘనంగా దాటోడి వేడుక



దాటోడి వేడుకలో బంజారా మహిళలు

కారేపల్లి: బంజారా సాంప్రదాయాల్లో ఒక్కటైన 'దాటోడి పండుగ'ను మండలంలోని తండాల్లో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బంజారా సంస్కృతి సాంప్రదాయ దుస్తుల్లో బంజారా మహిళలు అలరించారు. నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

లంబాడీ భాషను 8వ షెడ్యూల్‌లో చేర్చాలి

పెనుబల్లి: లంబాడీ భాషను 8వ షెడ్యూల్‌లో చేర్చాలని లంబాడీ హక్కుల చట్టం రాష్ట్ర కార్యదర్శి గుగులోతు కృష్ణనాయక్, జిల్లా అధ్యక్షులు దశరథ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని వీయంబంజర్ సోమ్లానాయక్ తండాలో లంబాడీ హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘం జెండా ఎగురవేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నందు, పెనుబల్లి, తల్లాడ, కల్లూరు మండలాధ్యక్షులు పాండు నాయక్, భుక్యా రవి, నందు, మంగూ ఉన్నారు.

బ్యాంక్ సేవలపై అవగాహన

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం మామునూరు తెలంగాణా గ్రామీణ వికాస్ బ్యాంకు ఆధ్వర్యంలో బ్యాంక్ సేవలపై మేనేజర్ మహ్మద్ గులాబ్ దస్తగిరి అవగాహన కల్పించారు. హెచ్ఎం ఎస్.జ్యోతి కాంప్లెక్స్ సెక్రటరీ అనుమోలు కోటేశ్వరరావు, బ్యాంక్ క్యాషియర్ హర్షవర్ధన్‌రెడ్డి ఉన్నారు.

రెయిన్‌కోట్లు పంపిణీ

వైరా: వైరా మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బంది, వాటర్ వర్క్స్, ఎలక్ట్రీషియన్‌లకు రెయిన్ కోట్లను మంగళవారం మున్సిపల్ కమిషనర్ చింతా వేణు అందజేశారు. అదేవిధంగా రేడియం స్టిక్కర్ ఉన్న ఆప్రాన్లను అందజేశారు. ఇంజనీర్ వెంకట్రావు, నాగరాజు, శానిటరీ జవాన్లు, సిబ్బంది ఉన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

ఏన్కూరు: పర్యావరణం పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని ఎఫ్ఎస్ఓ డి.చక్రవర్తి కోరారు. పద్మశ్రీ వనజీవి రామయ్య జయంతి సందర్భంగా మండల పరిధిలోని తిమ్మారావుపేట ఓం ఆదిత్య గాయత్రి పాఠశాలలో మంగళవారం మొక్కలను నాటారు. బీట్ అధికారులు షేక్ అప్జల్, బి.చందర్, డి.కవిత, ప్రిన్సిపాల్ దాసరి రమేష్, మాజీ ఎంపీటీసీ గుగులోతు లచ్చిరాం నాయక్ పాల్గొన్నారు.

వితరణ

కల్లూరు: స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన 'ఒక పలక, ఒక బలపం, ఒక పుస్తకం' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అందజేసేందుకు ఎస్సై హరిత నోటుపుస్తకాలు, స్టేషనరీ సామగ్రిని మంగళవారం ఫౌండేషన్ కార్యాలయంలో ప్రతినిధి వరకా రామారావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్, ఎన్ఆర్ఐ దాతలను అభినందించారు. వరకా సీతారత్నకుమారి, వలంటీర్లు ఉబ్బన బాబూరావు, జల్లి రామకృష్ణ, గంపల శ్రీనివాసరావులు ఉన్నారు.

వరద ముంపు ప్రాంతాల పరిశీలన

ఎర్రుపాలెం: మండలంలోని తెల్లపాలెం, జమలాపురం, ఎర్రుపాలెం గ్రామాల్లో వరదలకు విపత్తు సంభవించే ప్రాంతాలను మంగళవారం తహసీల్దార్ ఎం.ఉషాశారద, ఎంపీడీఓ బి.సురేందర్ పరిశీలించారు. ఏవో సాయిశివ ఉన్నారు.

పాఠశాలలో ప్రకృతివనాన్ని తీసివేయాలి

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం గ్రామంలోని పాఠశాలలోని పల్లె ప్రకృతి వనాన్ని ఊరికి దూరంగా పెట్టాలని పలువురు గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు డీపీఓ ఆశాలత, డిప్యూటీ సీఈవో నాగపద్మజలను కోరారు. ఈ మేరకు మంగళవారం భీమవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను వారు తనిఖీ చేశారు. ప్రకృతి వనం ఉండటంతో విష కీటకాలు వస్తున్నాయని వాపోయ్యారు. అనంతరం పాఠశాల రికార్డులను అధికారులు పరిశీలించారు. ఎంపీడీవో సురేందర్, తదితరులున్నారు.

సమస్యలపై చైతన్యంతో పోరాడాలి



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

కొణిజర్ల: సమస్యలపై వ్యవసాయ కార్మికులు చైతన్యంతో సమరశీల పోరాటాలు నిర్వహించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(సీపీఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని తుమ్మలపల్లిలో మంగళవారం సంఘం మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా పిట్టల రాంబాబు, కంపసాటి వెంకన్నను ఎన్నుకున్నారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు యర్రా బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, సంఘం జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి ఏసు, నాయకులు కోటేశ్వరరావు, పిట్టల రాంబాబు, వెంకటేశ్వర్లు, పీవీరావు, వెంకన్న, శ్రీను, సైదులు, మల్లయ్య, రాజా ఉన్నారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం



మధిర: దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులకు సన్మానం

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. పలువురు వైద్యులను ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లి: ఫొటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో..



వైరా: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ..



ఏన్కూరులో..



కల్లూరు: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..



పెనుబల్లిలో..



తల్లాడలో..